# నమస్తే తెలంగాణ
## ఆదిలాబాద్ - నిర్మల్
8 | నిజామాబాద్ సోమవారం 17 ఫిబ్రవరి 2025 | ADILABAD NIRMAL




మెమొంటోను అందజేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

## విజేతలకు మెమొంటో అందజేత

ఎదులాపురం, ఫిబ్రవరి 16 : బెల్లూరి చాందా మైదానంలో జోగు ఆశన్న-భోజమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను ప్రదానం చేశారు. ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో జాన్వి వర్సెస్ న్యూ స్టార్ తలపడగా.. మొదట బ్యాటింగ్ చేసిన న్యూస్టార్ 157 పరుగులు సాధించింది. జాన్వి 137 పరుగులు చేసి ఓటమి పాలైంది. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ.. యేటా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో జోగు ఫౌండేషన్ ముందుంటుందంటూ క్రీడాలను ప్రోత్సహిస్తుందన్నారు. క్రికెట్ క్రీడల్లో జిల్లాకు గర్వకారణంగా నిలుస్తున్నటు వంటి హిమతేజ, తులసి రెడ్డి, కషాప్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనిస్, సాజిదుద్దీన్, బట్టు సతీశ్, దేవదాస్, ఉగ్గే విఠల్, భానుకర్ ప్రమోద్, వినోద్, క్రికెట్ నిర్వాహకులు అయూబ్ ఖాన్ అద్నన్, జమీల్, ఓం ప్రకాశ్, శ్రవణ్, నాని, రషీద్ ఖాన్, అఫ్సర్ బాస్ షా పాల్గొన్నారు.

## కుల సర్వేలో వివరాల నమోదుకు మరో చాన్స్

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 16 : కుల సర్వేలో పాల్గొనని వారు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కుల సర్వేలో వివరాలు నమోదు చేసుకునేందుకు ఆదివారం నుంచి 28 వరకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు గ్రామ పంచాయతీ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో వివరాలను ఫారాలు నింపి అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయంలో 63056 46600 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.



రోడ్డు మధ్య నుంచి వెళ్తున్న వాగు

## ప్రారంభించారు.. వదిలేశారు

కలగా బ్రిడ్జి నిర్మాణం

*ఆకొండపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గోండు గూడెం ఆదివాసులకు బ్రిడ్జి నిర్మాణం కలగా మిగిలింది. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి పీఆర్(ఫ్లడ్ డ్యామేజ్) కింద రూ.75 లక్షలు మంజూరు చేసింది. అప్పటి ప్రజాప్రతినిధులు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కానీ.. ఇప్పటి వరకు బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రస్తుత ప్రభుత్వం మొదలు పెట్టలేదు. దీంతో బ్రిడ్జి నిర్మాణం కలగా మిగిలింది. బ్రిడ్జిని నిర్మించాలని గూడెం పటేల్, ప్రజలు కోరుతున్నారు.* - దస్తురాబాద్, ఫిబ్రవరి 16





ఇచ్చోడ మండలంలోని ముక్రా(కే) గ్రామంలో మొక్కలు నాటి సెల్ఫీ దిగుతున్న మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి



ఆదిలాబాద్, ఫిబ్రవరి 16(నమస్తే తెలంగాణ) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గులాబీ బాస్ కేసీఆర్ పుట్టిన రోజును ఘనంగా జరుకునేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు సిద్ధమయ్యారు. కేసీఆర్ ముందస్తు పుట్టిన రోజు వేడుకలు ఇప్పటికే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ నాయకులతోపాటు ప్రజలు ఆదివారం వృక్షార్చన కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఒక్కో మొక్కను నాటి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రైతులు తమ పొలాల్లో కేసీఆర్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ముక్రా(కే) మాజీ సర్పంచ్ మీనాక్షి-సుభాష్ గాడ్గే దంపతులు తమ మనవనికి కేసీఆర్ పేరు పెట్టారు. నేడు(సోమవారం) బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఆధ్వర్యంలో నేరడిగొండలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. 1000 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొననున్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకున్నది. ఆరు గ్యారెంటీల అమలులో విఫలంతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అయ్యాయి. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలు బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారు. దీంతో ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలకు అధిక సంఖ్యలో హాజరై తమ అభిమానాన్ని చాటుకోనున్నారు.

# బీఆర్ఎస్‌తోనే కార్యకర్తలకు ప్రాధాన్యత

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ● బీజేపీ మండల అధ్యక్షుడితోపాటు 100 మంది బీఆర్ఎస్‌లో చేరిక

నేరడిగొండ, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలందరికీ సమాన అవకాశాలను కల్పిస్తూ ప్రత్యేక గుర్తింపునిస్తుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లె సంతోష్ సింగ్, 100 మంది కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కేవలం బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందన్నారు. సంతోష్‌సింగ్ మాట్లాడుతూ.. అసలైన కార్యకర్తలను గుర్తించడంలో బీజేపీ విఫలమైందన్నారు. నమ్ముకున్న కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని విమర్శించారు. అనిల్ జాదవ్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌సింగ్‌తోపాటు బాక్రె లక్ష్మణ్, రబడ జగదీశ్, అభిలాష్, రాజేందర్, గంగా ప్రసాద్, శ్రీను, నగేశ్, సురేశ్, కృష్ణ, బోదాసు శంకర్, సురేందర్‌సింగ్, బాక్రె ప్రేమ్, పురుషోత్తం, సాబ్లె గణేశ్, కటక్‌వాల్ ఉత్తం, మహదు, ఆత్రం శంకర్, దన్‌రాజ్, కృష్ణ, సంతోష్, రోహిదాస్, తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

### బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బిగ్‌షాక్

నేరడిగొండ మండలంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బిగ్‌షాక్ తగిలింది. మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవీందర్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం గ్రామంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ.. ప్రతి పక్షంలో ఉన్న కూడా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రభుత్వాన్ని ఒప్పించి, కొట్లాడి అభివృద్ధికి నియోజకవర్గంలో నిధులు సమకూర్చడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ, నాయకుడు కేసీఆరే శ్రీరామ రక్ష అనే పార్టీలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేరామన్నారు. ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడటాన్ని నమ్మి నన్ను పార్టీలో చేరిన వారికి నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లె నానక్‌సింగ్, నాయకులు గులాబ్‌సింగ్, ప్రతాప్‌సింగ్, రాథోడ్ సురేందర్ పాల్గొన్నారు.



బీజేపీ నాయకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్



ఆరెపల్లి మాజీ సర్పంచ్ రవీందర్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్



## వల.. పక్షి విలవిల..

వలలో చిక్కుకుని మృతి చెందిన రామ చిలుకలు

● పంటల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వలలు తట్టుకుని చనిపోతున్న పక్షులు
● ఆందోళన చెందుతున్న పక్షి ప్రేమికులు.. చోద్యం చూస్తున్న అధికారులు



*యాసంగిలో జొన్న, మక్క, గోధుమ పంటలను రైతులు సాగు చేశారు. వీటిని అడవి పందులు, పశువుల నుంచి రక్షించుకునేందుకు వలలు ఏర్పాటు చేశారు. ఈ వలలు తట్టుకుని వందలాది పక్షులు మృత్యువాత పడుతున్నాయి. ఈ విషయంపై అటవీ శాఖ అధికారులు దృష్టి సారించాల్సి ఉండగా.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పక్షి ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన వలలను తొలగించి, పక్షులు చనిపోకుండా చర్యలు తీసుకోవాలని పక్షి ప్రేమికులు, ప్రజలు కోరుతున్నారు.*

*- ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 16*



చనిపోయిన గుడ్లగుబ



## మొక్కలు నాటిన పూర్ణచందర్ నాయక్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 16 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యుడు బోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు ఆదివారం హైదరాబాద్‌లోని జలగం మెంగల్‌రావ్ పార్క్‌లో మాజీ ఎంపీ సంతోష్ కుమార్, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఫౌండర్ రాఘువ యాదవ్‌తో కలిసి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాదావత్ పూర్ణచందర్ నాయక్ మొక్కలు నాటారు. రైతు బాంధవుడు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ పుట్టిన రోజున మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.





జోగినపల్లి సంతోష్‌తో కలిసి మొక్కలు నాటుతున్న బాదావత్ పూర్ణచందర్ నాయక్




శిథిలావస్థలో ఖానాపూర్ తాహసీల్దార్ కార్యాలయాల భవనం

## శిథిల భవనం

ఖానాపూర్, ఫిబ్రవరి 16 : ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల భవన సముదాయానికి కాలం చెల్లింది. పెంకల పైకప్పుతో నిర్మించిన ఈ భవనం కూలిపోయే స్థితికి చేరుకున్నది. కార్యాలయ సిబ్బంది తాత్కాలిక రేకుల హాల్ కింద విధులు నిర్వహిస్తున్నారు. భూముల రికార్డులు, పాత పహణిలు, అటవీ భూముల వివరాలు, ప్రభుత్వ భూములు, వాగులు వంకలు, తాగునీటి వనరుల కీలక రికార్డులు ఈ శిథిల భవనంలోనే ఉన్నాయి. ప్రమాదం జరగకముందే తెరుకోవాలని రాష్ట్ర సర్కారు, ఉన్నతాధికారులు తహసీల్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

*నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి విద్యానగర్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పని చేయడం లేదు. దీంతో శనివారం రాత్రి అంధకారంలో దర్శనమించింది. ఉన్నతాధికారులు స్పందించి ఖానాపూర్ మున్సిపాలిటీలోని సెంట్రల్ లైటింగ్ వెలిగేలా చూడాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.* - ఖానాపూర్, ఫిబ్రవరి 16

## వెలగని సెంట్రల్ లైటింగ్



అంధకారంలో ఖానాపూర్-నిర్మల్ జాతీయ రహదారి